www.suryaa.com
సూర్య
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 29, డిసెంబర్ 2023 పేజీలు - 8



## ప్రభుత్వ విప్‌ను శాలువతో సన్మానించిన బిల్డర్ వెంకటేశం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలసి ఎమ్మె ల్యేగా గెలుపొందినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బిల్డర్ పుల్లూరి వెంకటేశం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీ పథకాలకు భారీగా దరఖాస్తులు

**గ్రామ, పట్టణ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ**

**ఉచితంగా దరఖాస్తుల పంపిణీ**

**వారంరోజుల పాటు పల్లెలు, పట్టణాల్లో సందడి**

**ప్రతి అధికారి రోజుకు రెండు గ్రామాల సందర్శన**

**మండలాలలో తహసిల్దార్‌దే బాధ్యత**




నల్లగొండ జిల్లా బ్యూరో

కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా వాప్తంగా చేపట్టగా మొదటి రోజున పెద్ద ఎత్తున లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులు ఉచితంగా పంపిణీ చేసి పూర్తి చేసిన దరఖాస్తులు నేరుగా ప్రజల నుంచి అధికారులు స్వీకరించి రసీదులు లబ్ధి దారులకు అందజేశారు. ప్రజలు ఎక్కువగా మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకానికి లబ్ధి దారులు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. 28వ తేదీ నుండి జనవరి 6 వరకు పని దినాలలో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అధికారుల బృం దాలు పర్యటనలు చేసి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రజల వద్దకే పాలనకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. నేరుగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పక్కాగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని 844 గ్రామ పంచాయితీలు, 8 మున్సిపాలిటీల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకొని ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చేందుకు ఐదు గ్యారెంటీ స్కీములు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆ స్కీములను పక్కాగా అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీఇచ్చారు. అనుకున్నట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం వెంటవెంటనే జరిగింది. జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో భాగంగా అభయ హస్తంకు శ్రీకారం చుట్టారు. గ్రామ సభల ద్వారా ప్రజల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులను స్వీకరించారు. ముఖ్యంగా మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను పక్కాగా అమలు చేసేందుకు ప్రజలనుంచి పెద్ద ఎత్తున వినతులను స్వీకరించారు. రేషన్ కార్డులకు సంబంధించి కూడా దరఖస్తులు చేసుకునేందుకు వెసులు బాటు కల్పించారు. ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తుల స్వీర ణకు గ్రామాలలో ప్రతిరోజు 8 రోజుల పాటు ఉండి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీరించనున్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ప్రతి అధికారి రోజుకు రెండు గ్రామాలు సందర్శించవలసి ఉంటుంది. దరఖాస్తులను ప్రజలు ఎవ్వరు కూడా డబ్బులు పెట్టి కొనుగోలు చేయరాదని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎవ్వరికి కూడా డబ్బులు ఇవ్వరాదని ప్రభుత్వ ఆదేశం జారీ చేసింది. కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతి నిధులు సర్పంచులు,వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ జిల్లా బ్యూరో



నల్లగొండ పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమం పరిశీలించిన ఉమ్మడ నల్లగొండ జిల్లా నోడల్ అధికారి, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆర్.వి. కర్ణన్. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలనకోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ ఆఫీసర్, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను గురువారం నల్లగొండ పట్టణం పానగల్ లో 1వ వార్డు, డైట్ కళాశాలలో 5వ వార్డు, 21 వార్డులకు సంబంధించిన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులతో ఆయన మాట్లాడి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు, దరఖాస్తు ఏ విధంగా పూరించాలి అని వివరించారు. స్త్రీలు, పురుషులు, వృద్ధులు, వికలాంగులు, ఇతర విభాగాల వారీగా వచ్చిన దరఖాస్తుదారులతో కౌంటర్ల వారిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దరఖాస్తుదారులకు అధికారులు విధిగా దరఖాస్తు పూరించేటప్పుడు దరఖాస్తుదారుల వద్ద సేకరించి ఒకటికి రెండుసార్లు చదివి వినిపించి దరఖాస్తులోని పథకం వారిగా వివరాలను దరఖాస్తుదారుల వద్ద సేకరించి ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని వివరాలను పూరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలతో పాటు అభయ హస్తం గ్యారెంటీ పథకాలు పొందేలా దరఖాస్తు దారుల ఆయా పథకాల వద్ద ఎదురుగా టిక్ మార్క్ చేయాలని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద అర్హులు రూ. 2500 ఆర్థిక సహాయం దగ్గర టిక్ మార్క్ చేయాలన్నారు. అదేవిధంగా 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వద్ద టిక్ మార్క్ చేసి, గ్యాస్ కంపెనీ పేరు, నెంబర్, సిలిండర్ల సంఖ్య నమోదు చేయాలన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా భూముల వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని వారు, ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం వద్ద టిక్ మార్క్ చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు ఆయా వివరాలను తెలపాలన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల గృహ విద్యుత్ వినియోగం వివరాలు, చేయూత పథకంలో భాగంగా దివ్యాంగులు, వృద్ధాప్య, వితంతు, గీత కార్మికుల, చేనేత కార్మికుల, ఒంటరి మహిళ, మొదలగు పెన్షన్ల కోసం దరఖాస్తులు ఆయా విభాగం వద్ద విధిగా టిక్ మార్క్ చేయాలన్నారు. దరఖాస్తు పూరించేటప్పుడు అధికారులు దరఖాస్తుదారుల వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. అదే విధంగా విధిగా దరఖాస్తుదారులకు రసీదును అందించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో 48 వార్డ్‌లలో 48 టీమ్‌లు మున్సిపల్, అంగన్ వాడి, మెప్మా, ఆశాలతో టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు, ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు పని దినాల్లో ఆయా వార్డ్‌ల్లో దరఖాస్తులు స్వీకరణ చేస్తారని అన్నారు. పది టీమ్‌లు ప్రత్యేకంగా అన్ని వార్డ్ లలో పర్యటి స్తారని అన్నారు. మున్సిపల్ కార్యాలయం లో దరఖాస్తుల స్వీకరణ కు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఎస్‌సిడిసిఎన్ ఎస్ ఈ చంద్రమోహన్, 5వ వార్డు కౌన్సిలర్ పున్న గణేష్, 12వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అవతారంలో భక్తులకు దర్శనం

**అధ్యయనోత్సవాలు పరిసమాప్తి**





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అలంకరించి అల్వా రాధులు ముందు ప్రబంధ పారాయణములు పారాయనీకులచే గావించబడుచుండగా భక్తుల దర్శనార్థము ఆలయ తిరువీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించబడినది. అనంతరం శ్రీ స్వామివారి ఆలయంలో ఉత్సవమూర్తులకు తిరుమంజన నవ కళాశాల స్నపన మహెూత్సవము ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు అర్చకులు వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించి నారు. ఇరామానుజ నుత్తందారి ఉపదేశ రక్తి నమాలై అనుసంధానం గావించబడి అధ్యయనోత్సవాలు పరిసమాప్తి గావించబడినది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అలంకార సేవ విశిష్టత భగవానుడు తన సర్వాంతర్యామి తత్వాన్ని తెలియజేయుటకై దుష్ట శిక్షణ, శిష్ట పరిరక్షణార్థం తన భక్తుడైన ప్రహ్లాదుని వాక్యమును నిజము చేయుటకు నరసింహావతారము దాల్చెను. విష్ణు తత్వమైన అంతర్ బహిర్ వ్యాప్తిని, నారాయణ తత్వమును ప్రత్యక్షముగా ఈ నరసింహావతారములో

మిగతా 2లో

## జిట్ట నర్సమ్మకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపల్ వర్కర్ జిట్ట నర్సమ్మ (59) మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అవిశెట్టి శంకరయ్యలు సంతాపం తెలిపారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో గురువారం నరసమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. చిట్యాల మున్సిపల్ వర్కర్‌గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న నరసమ్మ అనారోగ్య కారణాల వల్ల మరణించటం పట్ల విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ వివిధ ప్రజాసంఘాల నాయకులు రమేష్, శ్రీను, నరసింహ పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యను సన్మానించిన దేవస్థాన విశ్రాంత ఉద్యోగుల సంఘం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు గురువారం ఉదయం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినారు. ముఖ్యముగా విశ్రాంత ఉద్యోగులకు ఇండ్ల స్థలములు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కొరకు స్థలము ఏర్పాటు చేయవలసి నదిగా కోరడమైనది. దానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శేషాచార్యులు, వి.నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కొక్కొండ యాదగిరి, కార్యవర్గ సభ్యులు పి.కృష్ణయ్య, జి.యాదగిరి, సంద్ర మల్లేష్, బలరాం, కె.ఆంజనేయులు, ఏ.సత్తయ్య, జి.అంజయ్య, ఏ.వెంకటలక్ష్మి, దామోదర్ రెడ్డి, కొక్కొండ యాదగిరి ప్రధాన కార్యదర్శి పెన్షనర్స్ సంఘం యాదగిరిగుట్ట దేవస్థానం.

## రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి. నియోజవర్గంలోని వివిధ ప్రాజెక్టుల మీద సమీక్ష సమావేశం జరిపి ఆయా అధికారులతో ప్రాజెక్టుల వివరాలు మరియు భువనగిరి ప్రజల సమస్యలను చర్చించి,వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## ఎఫ్‌యంఆర్‌ఎఐ ఆవిర్భావ దినోత్సవం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్ అసోసియేషన్ అఫ్ ఇండియా డైమాండ్ జూబ్లి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండావిష్కరణ గురువారం ఎఫ్‌యంఆర్‌ఎఐ ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా నల్గొండలో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్, యూనియన్ (సీఐటీయూ) ఆధ్వరంలో జిల్లా ఆధ్యక్షుడు నిరంజన్, చెరిపల్లి ఆధ్వర్యంలో, మెడికల్ స్టాకిస్ట్స్ పాయింట్, ప్రకాశం బజార్ వద్ద ముఖ్య అతిది గా వొచ్చిన రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కోటా. సుధాకర్‌చే ఎఫ్‌యంఆర్‌ఎఐ జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల్లో వస్తున్న మార్పులుకి వ్యతిరేఖంగా మరియు మందుల పై ఉన్న అధిక ధరలు తగ్గించాలి, మందులు మందుల పరికరాల పై ఉన్న జి యస్ టి నీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రవికుమార్, కోశాధికారి పోలా రమేష్, ఉపాధ్యక్షులు సిహెచ్ మహేష్ గౌడ్, సిహెచ్ అనిల్ కుమార్, ఉప కార్యదర్శి సోమస్వామి, కార్యవర్గ సభ్యులు రాంబాబు, నరేష్, వెంకటేష్, తాజుద్దీన్, 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ అండ్ పీజీ కళాశాలల కోశాధికారిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్

### నూతన ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కారం కళాశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి కృషి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధి యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారిగా భువనగిరి లోని శ్రీ సాయికృప డిగ్రీ, పిజి కళాశాల కరస్పాండెంట్ దరిప ల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నల్లగొండలో మంగళవారం జరిగిన సమావేశంలో తనని కోశాధికారిగా ఎన్నిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీ సీ.ప్రకాశ్, కేజీ టు పీజీ విద్యాసంస్థల రాష్ట్ర కన్వీనర్ జి. రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.సూర్యనారాయణ రెడ్డి మరియు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో గల కళాశాలల కరస్పాండెంట్స్ అందరికీ మరియు వివిధ కళాశాలల మేనేజ్మెంట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిగ్రీ కళాశాల యాజమాన్యం ఏం.సుభాష్ రెడ్డి, పి.భాస్కర్ రావు, సిహెచ్.ప్రభాకర్, బి సుభాష్ రెడ్డి, బి శంకరయ్య, ఇ.శ్రీశైలం, సిహెచ్ సత్యం గౌడ్, పి.రాజు, వి.సైదులు, ఇ.నాగయ్య, ఏ.వంశీధర్ రెడ్డి, ఏ.ప్రభాకర చారిలకు ధన్యవాదములు తెలియజేస్తూ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తానని, సంఘం బలోపేతమవడనికి అన్ని విధాలుగా నా విధులను నిర్వర్తిస్తానన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం ద్వారా డిగ్రీ అండ్ పీజీ కళాశాలల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తామని ఆయన అన్నారు. తనను ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారిగా ఎన్నిక చేసి, తన భాద్యతలు మరింతగా పెంచారని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అవతారంలో భక్తులకు దర్శనం

(మొదటిపేజీ తరువాయి)

దర్శించవచ్చును. నరసింహ అను పదములోని నకారం విష్ణువును రకారము విరాట్ పురుషుడని సింహ శబ్దము లయ వాచకము అని వేదములు, పురాణములు పేర్కొనుచున్నవి. ఈ అవతారమందు శ్రీ స్వామి వారు రౌద్రము, వాత్సల్యము రెండింటిని ఏకత్రితము చేసి అవతరించుట ఎంతో విశేషమై యున్నది. యాదవ రుషి ఘోరతపము ఆచరించగా శ్రీ స్వామి వారు ప్రసన్నుడై ఈ క్షేత్రంలో పంచరూపములతో ఆవిర్భవించి భక్తులకు దర్శన భాగ్యము కలిగించుచుండెను. భక్తాబీష్ట వర ప్రధాయిగా కొలిచిన వారి కొంగు బంగారమై నిలిచిన స్వామిని భక్తులు కొలుచుట ఎంతో విశేషమై యున్నది. ఈ ఉత్సవ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి కార్యనిర్వాహణాధికారి ఎం.రామకృష్ణా రావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్య నిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు, పాల్గొని శ్రీ స్వామివారి దర్శించుకుని తరించి నారు. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 25,35,488.

## భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

### బీసీ విద్యార్థి సంఘం



వలిగొండ, మేజర్‌న్యూస్ : భువనగిరికి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎస్సీ ఎస్టీ,బీసీ సంఘం తరఫున సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మేటి మహేష్, బాలాజీ నాయక్, వీరయ్య, వారు మాట్లాడుతూ విద్యార్థులు పడుతున్న కష్టాలను వివరించి భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని అలాగే సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కట్టించాలని విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ పై అసెంబ్లీలో ప్రస్తావించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

### చండూర్ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.దామోదర్ రావు



మునుగోడు, మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి అని చండూర్ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.దామోదర్ రావు అన్నారు. గురువారం మండలంలోని కల్వకుంట్ల, చల్మేడ పలివేల మరియు కల్వలపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమిష్టితో అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తులను అందజేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకునే విధంగా చెప్పాలని కోరారు. అధికారులు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో భాస్కర్, తాహాసిల్దార్ నరేందర్, డిప్యూటీ తహాసిల్దార్ నెలపట్ల నరేష్, మండల పరిషత్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్, ఎంపీవో సుమలత కల్వకుంట్ల గ్రామ సర్పంచ్ పగిల్ల బిక్షం ఉప సర్పంచ్ కుంభం యాదగిరి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి జెండాను ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనీ కాంగ్రెస్ పార్టీనీ తెలంగాణ ప్రజలు మరువ లేరన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదలకు అండ అని గుర్తుకు చేశారు.ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాద్యం అన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో సింగారం మాజీ సర్పంచ్ జిల్లా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ జంగం రాములు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంభం భూపాల్ రెడ్డి, దేశెట్టి భద్రయ్య,దేప జాన్ రెడ్డి,ఉప్పునూతల వెంకటేశ్వర్లు, కారింగు సత్తయ్య, యువ నాయకులు పాలకూరి చందు, నక్రేకంటి సాయి,పగిల్ల సత్యం, ఉప్పునూతల లింగ స్వామీ తది తరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్బవ దినోత్సవం సందర్భంగా, మండల



కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్క రించారు. ఆనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేకు కట్ చేసి మితా యి పంపిణీ చేసినారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ 138 ఏళ్ల చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన అన్నారు దేశానికి ప్రాణం ఇచ్చిన ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడం ఖాయమని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, జడ్పిటిసి లక్ష్మి జగన్మోహన్, పట్టణ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీలు వనం హర్షిని చంద్రశేఖర్, మొహమ్మద్ రెహాన్, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, మందడి రవీందర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి,గంగుల వేంకట్ రాజిరెడ్డి, పూస బాలకిషన్, కాంగ్రెస్ మహాళ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి,ఎండి అక్రమ్, కొత్తపల్లి అబ్రహం కుమార్, మొహమ్మద్ నాసర్,కోమ్ము శేఖర్, కేసుదాస్ వెంకటేశం, గోదాసు భాస్కర్, అయ్యాడపు నర్సిరెడ్డి,గంగపురం ప్రవీణ్ కుమార్, మినుముల సందీప్, గురుకు శివ, గురజాల మహేష్ రెడ్డి, మోటే క్రాంతి, ఎండి అజార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో అభయహస్తం

## అదనపు (రెవెన్యూ) జే. శ్రీనివాస్

*నల్లగొండ జిల్లా బ్యూరో*

గురువారం నాడు నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డైట్ కళాశాలలో 5వ వార్డు, 21 వ వార్డు, తిప్పర్తి మండలం రాయినిగూడెం గ్రామంలో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ ప్రతి కుంటుంబానికి దరఖాస్తులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలలో వార్డుల వారీగా, గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయితీలలో వారిగా ఈ దరఖాస్తులను పంపిణీ చేసి, ఆయా పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి అధికారులు స్వీకరిస్తారని తెలిపారు. అభయ హస్తం ఐదు గ్యారెంటీ లలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల కోసం దరఖాస్తులు వివరాలతో అందజేయాలని అన్నారు. అదే విధంగా కార్యక్రమాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు.

# మానవత్వం చాటుకున్న సాయి కుమార్ గౌడ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన రత్నపు ఎల్లమ్మ అనే మహిళ కొద్ది రోజుల క్రితం ఇంట్లిలో కాలు జారీ కిందపడటంతో తల వెనుక భాగంలో బలమైన గాయం అయి మెదడులో బ్లేడ్ అవ్వడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి భాగ లేకపోవడంతో ఆసుపత్రి ఖర్చుల కోసం మానవత్వంతో గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్ వారికి రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంపల రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్దపురి ఐలయ్య, గోగు హరిప్రసాద్, కునూరి నరేష్, కునూరి రాజు, ఎండీ ఇమామ్, మేడి అంజి, నేరేటి మల్లేష్, కందగట్ల భాస్కర్, ఎండీ. మొహిన్, బైకాని మల్లేష్, గోగు సురేష్, బొడ్డుపల్లి లింగయ్య, జెల్లా శ్రీనివాస్, అంతటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ యువకుల సహకారంతో

# కక్కిరేణి హైస్కూల్‌కి ప్రింటర్ బహుకరణ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ యువకుల సహాయంతోపాఠశాల విద్యాభివృద్ధి కోసం ప్రింటర్ ను బహుకరించారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రద్యు మ్నాచారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చదువుకున్న బడిని తమే బాధ్యతగా బాగు చేసుకోవాలనే దృక్పథంతో ఉన్న ఊరి మమకారంతో బడి పై ఉన్న ప్రేమతో ముందుకు రావడం అభినందనీయమని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజన్ బాబు, భద్రయ్య, సైదులు, గ్రామ యువకులు వేముల సైదులు, సోమనబోయిన దుఃఖేందర్, కన్నెబోయిన యాదయ్యా, నాగరాజు, నరేష్, విష్ణు, మెట్టు మధు, తెడ్ల రాజ్ కుమార్, పాపని జయప్రకాష్, నల్ల ప్రసాద్, వేముల వెంకన్న పాల్గోన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నేడు రామన్నపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం, సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం అధ్యక్షతన జరుగుతుందని, సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాలని, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే పేదలకు లబ్ధి

## ప్రజా పాలనతో సంక్షేమ పథకాల అమలు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లవేళలా నిరంతరం సేవకునిగా పనిచేస్తానని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని నిదానపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. పేదలకు లబ్ధి చేకూరలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఆయన సూచించారు.వందరోజుల్లో ఆరు గ్యారంటీలను ఇచ్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, తాహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి,మదర్ డైరీ డైరెక్టర్లు గంగల కృష్ణారెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుత్తా నర్సింహ్మారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు గోగు పద్మ సత్తయ్య, పిఆర్ ఏఈ, గాలయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమన్ కళ్యాణ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్త, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్ జైలుకు వేళ్లడం ఖాయం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణలో లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్ జైలుకు వేళ్లడం ఖాయం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేదల సంక్షేమ ద్వేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. దేశానికి స్వాతంత్రం తేవడంలో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ త్యాగాన్ని దేశ ప్రజలు మరువబోరని దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల బలిదానాన్ని ఆయన గుర్తు చేశారు. సామాజిక న్యాయం కోసం తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అలాంటి తెలంగాణని కెసిఆర్ కుటుంబం దోచుకుందని విమర్శించారు. అందుకు తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిందని తెలిపారు. అట్టడుగు ఉన్న పేదల కోసం కాంగ్రెస్ పార్టీ సామాజిక ప్రజాపాలన ప్రారంభించిందని కొనియాడారు. తెలంగాణలో 10 సంవత్సరాలు కేసీఆర్ పాలనలో దోపిడీ ఆత్మహత్యలు ,భూ కుంభకోణాలు, ప్రాజెక్టుల్లో కోట్లాది రూపాయలు దోచుకున్న బిఆర్ఎస్ పార్టీని తగిన మూల్యం చెల్లించుకున్నదని అన్నారు.తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.త్వరలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశానన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి వేస్తే వెనుకబాటుకు గురియైన మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, బొల్లం వెంకన్న యాదవ్, సాగర్ల లింగసామి,మాజీ ఎంపీటీసీ సభ్యులు పందుల బాస్కర్, మాజీ కోప్షన్ సభ్యులు ఎండీ అన్వర్,పందుల అశోక్, గ్రిగొరి, మదు ప్రసాద్, పందుల మల్లేష్, పందుల సంపత్, పందుల ఉదయ్, జిట్టగొని సైదులు, పాలకూరి మహేష్, కూరపాటి గణేష్ మునుగోటి శ్రీను, సత్తయ్య, సాగర్, రవి తదతరులు పాల్గొన్నారు.

# జె.యస్.ఆర్ బైక్ షోరూంను ప్రారంభించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

హాలియా, మేజర్‌న్యూస్ : హలియా పట్టణం మిర్యాలగూడ రోడ్ నందు గ్రీన్ మోటార్స్ నూతన జె.యస్.ఆర్ బైక్ షోరూమ్ ను ప్రారంభించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి షోరూమ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనుముల మండలం ఎంపీపీ సుమతీ పురుషోత్తం, నిడమనూరు యం.పి.పి బొల్లం జయమ్మ, తిరుమలగిరి(సాగర్) యం.పి.పి భగవాన్ నాయక్, వైస్ యం.పి.పి యడవల్లి దిలీప్ రెడ్డి, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, నంది కొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, బోయగూడెం సర్పంచ్ నెమలి కృష్ణ రెడ్డి, నెల్లి కల్ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హాలీం, అంజాద్ ఖాన్, హాజరీగూడెం ఉప సర్పంచ్ జలీల్,సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్,తదితరులు పాల్గొన్నారు.



# 6 గ్యారెంటీల దరఖాస్తు సేకరణ కార్యక్రమాన్నీ ప్రారంభించిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఆలేరు మున్సిపాలిటీలోని సాయిగూడెంలో ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని ప్రభు త్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. దరఖాస్తు సేకరణ కౌంటింగ్ ప్రారంభించి ప్రజల వద్ద నుండి ఆరు గ్యారెంటీల పథకాల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలను ప్రజల వద్దకి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో ప్రజాపాలన గ్రామసభను ఏర్పాటు చేసిందని,ఈ గ్రామ సభలో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ప్రజల వద్ద నుండి స్వీకరీంస్తారని తెలిపారు.మొట్ట మొదటగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, ఆరోగ్యశ్రీ 10 లక్షల పథకాన్ని ప్రారంభించినట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజల వద్దకే పాలన అనే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధి,వ్యక్తిగత అభివృద్ధి జరగాలని కోరికతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. ముందుగా యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** మండల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి



గ్రామం నుండి నూతన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా గురువారం మండలంలోని చింత చెట్టు తండా, దంజిలాల్ తండా, గుర్రపు తండా, పెండ్లి పాకల గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో బాలరాజు రెడ్డి తెలిపారు. చింతచెట్టు గ్రామంలో 380 కార్డు హోల్డర్లు ఉన్నప్పటికీ 247 మంది దరఖాస్తులు ఇచ్చారని, గంజి లాల్ తండాలో107 మంది కార్డు హెూల్డర్లు ఉన్నప్పటికీ 48 మంది దరఖాస్తు ఇచ్చారని, గుర్రపు తండాలో 80 మంది తెల్లరేషన్ కార్డు కార్డు హెూల్డర్ ఉన్నప్పటికీ 61 మంది దరఖాస్తులు ఇచ్చారని, పెండ్లి పాకుల గ్రామపంచాయతీలో 675 మంది తేల్లారేషన్ కార్డు హెూల్డర్లు ఉన్నప్పటికీ 227 మంది తిరిగి దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీవో బాలరాజు రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తు ఫారాలు గ్రామాల్లో ప్రతి ఇంటికి పంపమని కానీ తిరిగి ఇవ్వడంలో జాప్యం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ సూచన మేరకు కౌంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ వచ్చిన దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**చివ్వెంల :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా ప్రజలవద్దకే అధికార యంత్రాంగం వెళ్తుందిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన నమాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆయన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని గుంపుల గ్రామంలో ప్రజాపాలన లో భాగంగా అభయహస్తం 6 గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని అన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి పథకం, ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభించారని అన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ అనంతరం వాటిని పరిశీలించి అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు గ్యారె ంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధబూలా చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధరవత్ వీరన్న నాయక్, ఎంపీటీసీ వాసుదేవ్ రావు, మాజీ జడ్పిటీసీ చింతమళ్ళ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడేం :** మండలంలో ప్రజా పాలన గురువారం మండలం లోని పలు గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు.తొలి రోజు వల్లాపురం లో 73,తెల్లబల్లి లొ 68,ఈకే పేట లొ 26,రామాపురం లొ 25దరఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధికారులు సతీష్,వీరా రెడ్డిలు తెలిపారు.ఈకార్యక్రమం లో తహసిల్దార్ హేమా మాలిని ఎంపిడిఓ విజయ శ్రీ,ఎంపిడిఓ ఇమాం,ఎస్,ఐ ఏడుకొండలు, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

# టిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా బండారు గుర్వయ్య

నడిగూడేం, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర టిఎమ్మార్పీస్ మండల అధ్యక్షునిగా బండారు గుర్వయ్య ఎన్నికైనట్లు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు,కోదాడ ఇంచార్జి చింతబాబు మాదిగ తెలిపారు.గురువారం మండల కేంద్రం లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు.రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు గ్రామ,గ్రామాన నూతన కమిటీ లు వేసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.గత ప్రభుత్వాలు మాదిగలను మోసం చేసాయన్నారు.కుల వృత్తులు చేసుకుంటూ డప్పు కొట్టేవారికి 3 వేల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాలకు మొత పెట్టుకున్నా పట్టించుకో లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ డప్పులు కొట్టే వారికి, చెప్పులు కుట్టే వారికి 3 వేల రూ.లు మంజూరు చేయాలన్నారు.వచెచ పార్లమెంటు సమావేశాల్లో బిజెపి ప్రభుత్వం ఎస్సీల ఎబిసిడీ వర్గీకరణ చేపట్టకపోతే బీజేపీ ని ఓడించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ఈకార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహం,జిల్లానాయకులు బొల్లేపల్లీ స్వామి,మండల నాయకులు బొడ్డుపల్లి కృష్ణ,బండారు శ్రీనివాస్,కాంపాటి చంద్ర శేఖర్,రాజా కందుకూరి,మధు,నాగరాజు, గోపాల్,దాస్, సందీప్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా ముద్దుబిడ్డ పోటు శ్రీనివాసరావు జీవితం ఆదర్శం

## మల్లు లక్ష్మి

మునగాల, మేజర్‌న్యూస్ : ఎర్రజెండా ముద్దుబిడ్డ సిపిఎం నాయకులు పోటు శ్రీనివాసరావు జీవితం ఆదర్శమని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు గురువారం కొక్కిరేణి గ్రామంలోని ఇటీవల మృతి చెందిన పోటు శ్రీనివాసరావు సంస్మరణ సభకు ముఖ్యఅతిధగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటు శ్రీనివాసరావు మిలటెంట్ కార్యకర్తగా. ఎర్రజెండా పట్ల సంచలమైన విశ్వసం గొప్ప నాయకుడు అనివారు అన్నారు.పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని తన జీవితకాలంలో ప్రజా సమస్యలపై పనిచేసే వ్యక్తులు చిరస్మరణీయులని వారు అన్నారు శ్రీనివాస రావు మృతి సిపిఎం పార్టీకి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో సిపిఎం గ్రామ కార్యదర్శి వర్గ సభ్యుల మేదరమెట్ల వెంకటేశ్వరరావు మట్టిపల్లి సైదులు బుర్రి శ్రీరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి జుట్టు కొండ బసవయ్య సిపిఎం మండల కార్యదర్శి చంద చంద్రయ్య కోదాడ మేళ్లచెరువు పార్టీ మండల కార్యదర్శి మిట్ట కడుపుల ముత్యాలు వట్టేపు సైదులు కొక్కిరేణి గ్రామం మాజీ సర్పంచ్ ఒక్కవంతల ప్రభాకర్ రావు రావులపెంట వెంకన్న సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ చెంబయ్య ఉప సర్పంచ్ రావులపెంట బ్రహ్మం మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య ఇంటూరు హుస్సేన్ ములకలపల్లి సైదులు యానాల సోమయ్య పోటు గోపాలరావు మేడేపల్లి ప్రసాద్ పోటు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు ముందుగా శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీలకు దరఖాస్తులు చేసుకోండి

## ఎంపీపీ యలక బిందు

మునగాల,మేజర్‌న్యూస్:ప్రజా సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రజాపాలన అభయ హస్తం గ్యారెంటీ లకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ యలక బిందు అన్నారు.గురువారం మండలం లోని మధవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో అభయ హస్తం ఆరు గ్యారెంటీల ప్రజా పాలన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఆంళు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్,వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, స్థానిక సర్పంచ్ విజయ లక్ష్మి,ఎంపీడిఓ,ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్సి తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో అన్నదానం

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నల్లబండగూడెం సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం నిర్వహించారు. దాతలు కడియం వెంకటస్వామిదాస్ (శ్యామ్), అరుణ దంపతులు, కుమార్తె జయలక్ష్మి సహకారంతో అన్నదానం నిర్వహించారు. గురువారం కావడంతో సాయిబాబా భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, భక్తులు పాల్గొన్నారు.

# గిడ్డంగుల్లో ధాన్యం నిలువ చేసుకునే విధానం అవగాహన

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో గురువారం నాడు డబ్ల్యూడిఆర్ఎ (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ అథారిటీ) ఎడబ్ల్యూఆర్(నెగోషియబుల్ వే ర్ హౌస్) లపై రైతులు, వ్యాపారులు, పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపిహెచ్ఎం) నండి అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ ఏ.మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియజేశారు.పొలంలో ఎలుకలు యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే ఇంచార్జి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీ డి. నరేష్, మాట్లాడుతూ రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం ధాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వలపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదర్శ్ కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిస్ట్ తీసుకునే విధానాన్ని, ఆ రిసిస్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిస్ట్ ద్వారా ఆన్లైన్ లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేతలు ఏ కిరణ్, యస్ ఆర్ యాఫ్ అనిల్, వివిధ గ్రామాల రైతులు నరేంద్రనాయక్, సైదులు, నాగయ్య, లచ్చమ్మ లతోపాటు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన అర్హులైన ప్రతి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అర్చన రవి...

## 24వ వార్డులో ప్రజా పరిపాలన ప్రారంభం...

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా పాలన పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజల వద్దకే వస్తుందని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి అన్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్చన రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరి నుంచి గృహలక్ష్మి, రైతుభరోసా, మహాలక్ష్మి, అభయహస్తం, గృహజ్యోతి,,చేయూత పథకాలకు ద రఖాస్తులను స్వీకరిస్తుంద న్నారు.అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు ఫారం నింపి జనవరి 6వ తేదీ వరకు సంబంధించిన ఆధారపత్రాలను జత చేసి వార్డు అధికారికి ఇవ్వాలని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ గుంజా భవాని, వార్డు ఇంచార్జి, మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్, వార్డు అధికారి ఆకుల నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మెయిన్ సెంటర్లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్ పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాగం పెద్ది రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పార్టీని అధికారంలోకి తేవడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేటట్టు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, స్థానిక సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, బద్రి నాయక్, సాలయ్య పాల్గొన్నారు.

**దేవరకొండ ః** గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ



జెండా ఎగుర వేసి కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేశ స్వాతంత్రం కోసం పోరాడినటువంటి పార్టీ, అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో ప్రతి మున్సిపాలిటీలలో పట్టణాలలో గ్రామ పంచాయితీలో ప్రజా ప్రతినిధులు అధికారుల చే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజునే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టింది ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అభయహస్తం గ్యారెంటీ పథకాలను మహాలక్ష్మి పథకం కింద 2500, వంటగ్యాస్ సిలిండర్ 500, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఐదు లక్షలు రైతు భరోసా పథకం కింద 15000, గృహజ్యోతి పథకం కింద 2 యూనిట్ల వరకు ఉచితం చేయూత పథకం ద్వారా, వృద్ధాప్య పించన్లు 4000, వికలాంగులకు 6000 రూపాయలు ఇవే కాకుడా నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ల ద్వారా త్వరలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీ జానీ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, పీసీసీ సభ్యులు పి ఎ సి చైర్మన్ జాల నరసింహారెడ్డి, మూనిస్ పున్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** బొజ్జగూడెంతండలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధారావత్ సైదులు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ హరిప్రసాద్, నాగరాజు, రాజు నాయక్, బలరాం నాయక్, కాంతారావు, బాబు, సైదులు, రామోజీ, హరియా, రామకోటి, వెంకట్రాం నాయక్ పాల్గొన్నారు.



**కోదాడ రూరల్ :** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా



నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవేటి రామారావు తదితరులు హాజరై జెండా ఆవిష్కరించారు. వేడుకల్లో ముత్తవరపు పాండురంగారావు, బషీర్, కందుల కోటేశ్వరరావు, కొంణతం ఉమ శ్రీనివాసరెడ్డి, సామినేని ప్రమీల, పబ్బా గీత, రామినేని శ్రీనివాసరావు, అంబడికర్ర శ్రీను, అల్తాఫ్ హుస్సేన్, ఎజాజ్, అజీం, బాగ్దాద్, బాజాన్, పంది తిరపయ్య, డేగ శ్రీధర్, షమ్మి, వెంకటేశ్వర్లు, రాజు, రవి, కొండల్‌రెడ్డి, బసవయ్య, దాదావలి పాల్గొన్నారు.

**చిట్యాల :** కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల



మున్సిపాలిటీ కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.10 సంవత్సరాల నుండి జెండా మోసిన కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ కోసం తమ జీవితాలని త్యాగం చేసిన కుటుంబం ఇందిరా గాంధీ కుటుంబం ప్రజల కనీస అవసరాల అనుగుణంగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీని నడిపించి చివరికి పార్టీ కోసం వారి ప్రాణం త్యాగం చేసారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండాలని పిలుపుని చ్చారు. అనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, కౌన్సిలర్లు జడల పూలమ్మ చిన్న మల్లయ్య, రేముడాల లింగస్వా మి, ఎద్దులపూరి కృష్ణ, ఎస్.కె ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, కోమటిరెడ్డి రాంరెడ్డి, మారగోని ఆంజనేయులు, జిట్టా చంద్రకాంత్, అద్దెల లింగారెడ్డి, రేముడాల మధు, దామనురి అశోక్, కొసనం అశోక్, ముబీన్, కంభంపాటి సైదులు వివిధ హొదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్



పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవమును గురువారం చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనం వద్ద చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ పాల్గొని కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, మునుగోడు నిజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని రమేష్ మునుగోడు నియోజవర్గ ఎన్ఎస్‌యుఐ రాచకొండ భార్గవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, కామ్మెట్టి భాస్కర్ గుప్త సీనియర్ నాయకులు జీడ్రా అంజిరెడ్డి, నల్ల నరసింహ, ముగుదాల రమేష్ గుండు మల్లయ్య ఎస్.కే.జానీ బాబు చింతల వెంకటరెడ్డి పాలడుగు వెంకటేశం గుప్తా నందగిరి భీమయ్య చెరుకు లింగస్వామి గౌడ్ కళ్యా దయాకర్ రెడ్డి కొసనం భాస్కర్ రెడ్డి ఆవుల యేసు ఎర్రగోని లింగస్వామి రావుల స్వామి చింతల సాయిలు మాదాని గోపాల్ దొనకొండ కృష్ణ షాముకూరు యాదయ్య చామకూరి రాజయ్య ఏనుగు రవీందర్ రెడ్డి ఎజాస్ పాషా వెంకటేష్ గోష్కరవి మాదాని ఎల్లప్ప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణ పరిధిలోని పానగల్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ



138వ ఆవిర్భావ దినోత్సవం. ఫ్లైఓవర్ నుంచి పానగల్ వరకు భారీ ర్యాలీ. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండావిష్కరణ. పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య ఎంపీపీ మనిమద్ది సుమన్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం ః** మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ



దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. దేశం కోసం పార్టీ చేసిన సేవలను గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, అన్నేబోయిన సుధాకర్, జడ్పీటీసీ ఎర్ర రాణిలా తదితరులు పాల్గోన్నారు.

**మర్రిగూడ ః** కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో



మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారున దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతో గొప్ప చరిత్ర ఉందని అన్నారు. గొప్పగొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ జన్మనిచ్చిందని కొనియాడారు. రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చినట్టుగానే కాంగ్రెస్ 6 గ్యారెంటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాలయ్య, సీనియర్ నాయకులు ఈద రాములు, పగడాల అంజయ్య, అశ్వక్, యాదయ్య, వెంకటం చంద్రయ్య, చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** హాలియా మండల కేంద్రంలో మెయిన్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల కష్టపడి పార్టీని అధికారంలో తేవడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరి అర్హులైన వారందరినీ సంక్షేమ పథకాలు అందేటట్టు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకునూరి నారాయణ, గౌని రాజా రమేష్ యాదవ్, కుందూరు వెంకటరెడ్డి. ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా సెక్రెటరీ పొదిల్లా కృష్ణ, గడ్డం రమణయ్య. యేసు రాజు, అన్నిపాక శ్రీను, చేదురిపల్లి ముత్యాలు, పాండు నాయక్, రాజేందర్ రెడ్డి, రెడ్డిమల్ల సురేష్‌కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.



సూర్య



# ఇందిరమ్మ రాజ్యం ద్వారా అన్ని వర్గాలకు లబ్ధి : వేముల వీరేశం





చిట్యాల, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని శివనేనిగూడెంలో "ప్రజా పాలన"లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీరేశం హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా పాలన కావాలని పాలన ప్రజల దగ్గరికి రావాలని ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యమైతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన మాటలను నిజం చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు అవగానే పాలను ప్రజల చెంతకు తీసుకొచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వంగా ముందుకు పోతుందని ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు పథకాలు అమలు చేశామని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు చేశామన్నారు. గడిచిన 10 ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే ఇచ్చిన హామీ ఒకటి నెరవేర్చలేదు. ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు తప్ప ఎక్కడా అభివృద్ధి చేసిందిలేదన్నారు. ఎంతోమంది తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు త్యాగాలు చేస్తే తెలంగాణ వచ్చిందని,బలిదానాలు చూసి చలించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజల బాధలు పోలే ఉద్యమకారు లకు గౌరవం దక్కలేదని అన్నారు. నేను కోరుకున్న తెలంగాణ కావాలంటే ప్రజల అభివృద్ధి గుర్చి పథకాలు ప్రవేశపెట్టాలని ఆరు గ్యారెంటీలను అమలుని సోనియాగాంధీ సూచించారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరు లక్షల కోట్లు అప్పు చేసి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి వెళ్లిందన్నారు. ప్రజల సొమ్మును దుబారా చేసి అప్పుల తెలంగాణ గా మర్చిందని 60 కోట్లతో 22 ల్యాండ్ క్రూజర్ వాహనాలను కొనుగోలు చేసి పెట్టిందంటే గత ప్రభుత్వం ఏ విధంగా ఉందో అర్థమవుతుందని విమర్శించారు. ప్రజల పైసలను ప్రజలకే ఖర్చు పెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందని తెలిపారు.పిలాయిపల్లి ధర్మారెడ్డి బ్రాహ్మణ వెల్లంల,నక్కల గండి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మిగతా మంత్రులు ఇరిగేషన్ పై రివ్యూ మీటింగ్ జరిపారని పెండింగ్ లో ఉన్న ప్రతి ప్రాజెక్టుని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రులు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల్లో నేను ఇచ్చిన మాట ప్రకారం బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం, ధర్మారెడ్డి పిలాయిపల్లి పునాది గాని కాలువ నిర్మాణ పనులని త్వరలోనే పూర్తి చేయిస్తానని, పూర్తి చేయని ఎడల రాజకీయాల నుండి నుంచి వైదొలుగతానని , ప్రతి వారంలో రెండు రోజులు నియోజకవర్గంలోని ఇరిగేషన్ శాఖపై సమీక్ష నిర్వహించి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అభయహస్తం పథకాల గురించి మహిళలు ఎవరు ఆందోళనకు గురి కావొద్దు ప్రతి గ్రామంలో వారి వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ కమిషనర్ మందడి రామ దుర్గారెడ్డి అభయాసం పాలన ప్రత్యేక అధికారి కాజా నజీమ్ అలీ, నార్కట్ పల్లి సీఐ టి.మహేష్, ఎస్ఐలు ఇరుగు రవి,నవీన్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి కౌన్సిలర్లు కోనేటి కృష్ణ,జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, రెమిడాల లింగస్వామి,బెల్లి సత్తయ్య జిట్టా పద్మ సిలువేరు మౌనిక శేఖర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, నర్రా మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్,బొబ్బిలి రామిరెడ్డి, జిట్టా చంద్రకాంత్,మారగోని ఆంజనేయులు, ఏస్ కే ఇబ్రహిం, మల్లెబోయిన మల్లేష్, గొంద్రు మహేందర్ రెడ్డి, నూతి సైదులు, ఎడ్ల మహాలింగం, కొసనం అశోకు సల్లా రాజు పాల్గొన్నారు.

**చివ్వెంల :** మండల కేంద్రంలో ని గుంపుల, తుల్జారావ్ పేట, బీమ్ల తండ, మొగ్గయ్య



గూడెం, గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో స్పెషల్ అధికారి జడ్పీ సి ఆ ఓ గుర్రం సురేష్ మండల తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి హాజరై ప్రారంభించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర నూతన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రజా పాలన ను కోరుకున్న ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలందరికి మాట ఇచ్చిలన్టు గానే, ప్రమాణ స్వీకారం చేసిన రోజునే అభయహస్తం 6 గ్యారెంటీల ఫైలుపై తొలి సంతకం చేశారని వాటిని అమలు లోకి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు పథకాల లబ్ధిదారుల కోసం ఒకే దరఖాస్తులను ప్రభుత్వం చూయించిందని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల కోసం దరఖాస్తులో వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఇంటి యజమాని పేరు, సామాజిక వర్గం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్, వృత్తి, చిరునామా, కుటుంబ సభ్యులందరి వివరాన్నింటినీ దరఖాస్తులో పూరించాలన్నారు. అభయహస్తం గ్యారెంటీ పథకాల్లో దేనికోసం దరఖాస్తు చేస్తున్నారో వాటికి టిక్ చేయాలని దరఖాస్తులను అధికారులు దరఖాస్తు ముట్టినట్టుగా ఆయనకు రసీదు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి గోపి, ఏపీఓ ఇరుగు నాగయ్య, వ్యవసాయ విస్లీర్ణ అధికారి ఆశకుమారి, ఏఈఓ పవన్, ఆర్ఐ రామారావు, సర్పంచులు ధరవత్ హముడా, భూక్యా రాజ్యాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ఎంపీపీ కోలను సునీత



వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ప్రజా పాలన ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ ప్రజా పాలన పథకాలను ఉపయోగించుకోవాలని దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్ సర్పంచ్ లాలమ్మ ఎంపీటీసీ ముద్దసాని నీతా రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలం వేంబావి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొనీ. మాట్లాడుతూ ప్రజా పాలన రావాలని, ప్రజలకి ప్రభుత్వానికి మధ్యన వారధిగా అధికారులు ప్రజా ప్రతినిధులు పనిచేసే విధానం రావాలని,ఎన్నికల సందర్భంగా సోనియా గాంధీ ప్రకటించిన ఆరుగ్యారంటీ స్కీం లను ప్రతి లబ్ధిదారులకు అందజేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని, ప్రజా ప్రభుత్వం వచ్చిందని, ఈ పథకాల కొరకు డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకుంటామని, ఆ తర్వాత కూడా ఎప్పుడైనా దరఖాస్తులను గ్రామ కార్యదర్శి కి అందజేయవచ్చని, అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి 6 గ్యారంటీ స్కీములను అందిస్తూ, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులను ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలియజేశారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000, రైతు మిత్ర పథకం కింద అందిస్తామని, ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవారికి గృహలక్ష్మి పథకం కింద ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, ప్రతి కుటుంబానికి 2 యూనిట్ల ఉచిత విద్యుత్ ను, 500 రూపాయలకే వంట గ్యాస్ ను గ్యారెంటీ స్కీంల కింద అందజేస్తామని తెలియజేశారు. వేంబ్బావి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనము, డ్రైనేజీలను సిసి రోడ్లను నిర్మిస్తానని, గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలను, ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్



దశరథ, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, వేంబావి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, తాల్ల వెల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, అద్దెల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, బట్టు ఐలేష్, ప్రభుత్వ అధికారులు, ఎం.ఏ.ఓ గిరిబాబు, ఎంపీ ఓ పద్మ, ఏఈఓ వికాస్, రజిత, దయాకర్, ఆశా వర్కర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**మునుగోడు :** ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్ లో



నమోదు చేయాలి అని జెడ్పి సీఈవో ప్రేమకరన్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో ప్రజా పాలనకు సంబంధించి గ్రామ సభ నిర్వహించగా అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారాలను కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల ను స్వీకరించే కౌంటర్లని పర్యవేక్షించినారు.అధికారులను నమోదు చేసిన రిజిస్టర్లని తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన కల్వలపల్లి టీం లీడర్ విజయభాస్కర్ సబ్ ఇన్స్‌పెక్టర్ చందా వెంకటేశ్వర్లు, పులిపల్పుల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోనీ నరసింహ, ఈజీఎస్ ఏపీఎం శ్రీనివాస్, ఆర్ఐ నాగరాజు, పంచాయతీ సర్పంచ్ వంటెపాక జగన్, కార్యదర్శి లింగా స్వామీ ఎంపిటిసి వెంటేపాక వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



అని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్ మరియు మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ అన్నారు. గురువారం మండలంలోని చల్మెడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా పాలన అభయ హస్తం ధరఖాస్తుల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించినారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపా రాణి మాట్లాడుతూ గతంలో మాదిరిగా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి మీ దరకాస్తులు స్వీకరిస్తారని,మీ సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఒక్కరూ కూడా అదేర్య పడకుండా ఈరోజు నుంచి జనవరి 6 వ తారీకు వరకు గ్రామాలలో అధికారులు వచ్చి ప్రజా పాలనలో దరఖాస్తు లు తీసుకుంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటలలోనే రెండు గ్యారంటీ లు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారన్నారు. హామీ ఇచ్చిన అన్ని గ్యారంటీలు త్వరలో అమలు అవుతాయి అన్నారు.గ్రామ సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు ప్రజలకు గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో చలిమెడ సర్పంచ్ కర్నాటి మహేశ్వరి, తహసీల్దార్ నరేందర్, గ్రామ సెక్రటరీ సింధు, బండమిది యాదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మండల కేంద్రంలోని మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంచి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, మునుగోడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పందుల భాస్కర్, సాగర్ల లింగస్వామి,ఎండీ అన్వర్, పాలకూరి యాదయ్య, సత్తయ్య, పాల్వాయి జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్ రెడ్డి, సూర్య ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిలివేరు సుదర్శన్, ఎండి రఫీక్,జిట్టగోని సైదులు, పందుల ఉదయ్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

## గార్లపాటి శ్రీనివాసులు



గుండాల, మేజర్‌న్యూస్ ః ప్రజాపాలనాలో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుకు లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరాణ కార్యక్రమాన్ని గురువారం బుర్జుబావిలో టీమ్ లీడర్ గార్లపాటి శ్రీనివాసులు(ఎంపిడిఓ) ముఖ్యమంత్రి సందేశం చదికి ప్రారంభించారు. ఆరు గ్యారెంటీల పథకాలకు అర్హులైన వారు నేరుగా ఏర్పాటు చేసిన కేంద్రాలలో 28 నుండి 6 తేదీ వరకు దరఖాస్తుతో ఆరు పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అన్నారు. సూచించిన తేదీలలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఎంపీపీ అమరావతి శోభన్ బాబు మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు. జిల్లా కో ఆప్షన్ సభ్యులు. ఎండి ఖాలీల్ సర్పంచ్ రమేష్, ప్రజా పాలనా టీం సభ్యులు, దామోదర్(ఎఇ.పిఆర్), నూర్ కౌంటర్ ఇంచార్జిగా భాస్కర్, కొమురయ్య ఐసిడిఎస్ సూపర్వైసర్ యాకు పాషా బేగం, ఎఎన్ఎం, ఆశావర్కర్, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

***కోదాడ టౌన్ :*** రామలక్ష్మీపురంలో ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరించారు.



స్పెషల్ ఆఫీసర్, ఏడీఏ వాసు, ఎంపీడీఓ విజయశ్రీ, తహశీల్దార్, జడ్పీటీసీ కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్ మస్తాన్, కార్యదర్శి, పాపిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్ 17వ వార్డులో ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ




నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జి దాదావలి పాల్గొన్నారు. వార్డు ప్రజలు 6 గ్యారెంటీ పథకాల కొరకు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

1)

పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

–1,2,3 వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

– కాంగ్రెస్ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు .చౌటుప్పల పట్టణ మున్సిపల్ కేంద్రంలోని

1,2,3 వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం ,ఏసీపీ మొగులయ్య ,సిఐ దేవేందర్, ఆర్డీవో జగన్నాథం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారథ్యంలో అభయ హస్తం 06,గ్యారంటీల పథకాలు ప్రజలందరీకి చెందుతాయని అన్నారు. ప్రజా పాలన కోరుకుని, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు మీ




అందరికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చినట్టుగానే ప్రమాణ స్వీకారం రోజునే అభయహస్తం ఆరు గ్యారెంటీలపై తొలి సంతకాన్ని చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికీ రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వైద్య సాయం వంటి గ్యారంటీలను అమలుచేసి చరిత్ర సృష్టించిందన్నారు. అదే సంకల్పంతో మిగిలిన గ్యారెంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ తెలియజేసేందుకు గర్విస్తున్నామన్నారు. చివరి వరుసలో ఉన్నా పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్టం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా పాలన ఉద్దేశము నిస్సహాయులకు సాయం చేయటమే, స్వయంగా ప్రభుత్వమే ఇవాళ మీ వార్డుకి, మీ ఇంటికి వచ్చి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతీ ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంద న్నారు. ఈ మహత్తర అవకాశాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకుం టారని, ప్రజా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమయజ్ఞంలో భాగస్వాములుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి వై మొగిలయ్య, సిఐ ఎస్ దేవేందర్, ఆర్డిఓ జగన్నాథ రావు ,విద్యుత్ శాఖ డి ఈ విజయభాస్కర్ రెడ్డి, ఏడి శ్యామ్, ఏఈ ఆర్ సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్ కొరగొని లింగస్వామీ, బత్తుల రాజ్య లక్ష్మి, బండమీద మల్లేష్, కొయ్యడ సైదులు గౌడ్, సుల్తాన్ రాజు,ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, అంతటి బాలరాజు, కామిషెట్టి భాస్కర్,నాయకులు కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, మాజీ సర్పంచి దొనకొండ ఈదయ్య, దొనకొండ క్రిష్ణ, నరసింహా, వివిధ శాఖల ఆఫీసర్స్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారెంటీ దరఖాస్తుల భాగంగా ఈరోజు



చింతపల్లి మండలం జరుపల తండా గ్రామపంచాయతీలో ప్రజల నుంచి దరఖాస్తు తీసుకున్నామని నయాబు తహసిల్దార్ ప్రసాద్ నాయక్ తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ విఆర్ఓ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్, ప్రజా ప్రతినిధులు సర్పంచ్, ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాలెం తండాలో 235 దరఖాస్తులు, ప్రశాంతపురి తండాలో 111 దరఖాస్తులు, జరుపల తండా లో 78, దేన్గతండాలు 118 దరఖాస్తులు వచ్చాయని ఎమ్మార్వో. శంషుద్దీన్ తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులు వివిధ గ్రామాల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. మాకు పథకాలు వస్తాయా, పోతాయా ,ఉన్నవి ఉంటాయా లేవా పాత రేషన్ కార్డు ఉంటుందా, పోతదా, అని అయోమయం గురవుతున్నారు. కొంతమంది బతుకుదెరువు గురించి వేరే ఊర్లో ఉంటారని, పొలాలు సొంత ఊర్లో ఉంటాయని వారు అయోమయానికి గురవుతు న్నారు. దీనిపై అధికారులు వివరణ ఇవ్వాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

***యాదగిరిగుట్ట :*** యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 28.12.2023 గురువారం రోజున ఉదయం 8 గంటలకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ భీర్ల అయిలయ్య ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6గ్యారంటీలలో భాగంగా (ప్రజాపాలన) అభయ హస్తం 6 గ్యారంటీలకు శ్రీకారం చుట్టారు ఈకార్యక్రమాన్ని గురువారం 7,8 వార్డులలో ప్రారంభించిన యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, 8వార్డు కౌన్సిలర్ ముక్కర్లా మల్లేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు పెరాబోయిన పెంటయ్య, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, ఎఇ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




***చౌటుప్పల్ :*** చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామంలో అభయ హస్తం 6




గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం చౌటుప్పల్ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్యశ్రీ, 10 లక్షల బీమా పథకా లను అమలు చేసిందన్నారు. మేనిఫెస్టోలోని 6 గ్యారంటీల పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారానికి సంబంధిత జిరాక్స్ పత్రాలను జత చేసి అధికా రులకు అందజేసి లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖా స్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలను



ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని పేద ప్రజల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని తాసిల్దార్ యాదగిరి రెడ్డి ఎంపీడీవో భీమ్ సింగ్ నాయకులు అన్నారు గురువారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా పాపని బావి తండా సింగారం తండా కాశీ తండాలలో సంబంధిత సిబ్బంది 6గ్యారెంటీల దరఖాస్తును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టారు దీనిలో భాగంగా ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజలు దరఖాస్తును పూర్తి చేసి గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ 2 నుంచి 5 వరకు కౌంటర్లు ఏర్పాటు చేసి, దరఖాస్తులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దశరథ, సముద్రాల సూరి, యాదగిరి, కార్యదర్శి జ్యోతి, సృజన, సర్పంచ్ వీరోజి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం ః*** ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు నడుం ప్రభుత్వం




బిగించింది.దీనికి సంబందిచిన దరఖాస్తులు నేరుగా ప్రజల నుంచి సేకరించేందుకు ప్రజా పాలన ప్రారంభించిదని శాలిగౌరారం జెడ్పీటీసి ఎర్ర రాణిల అన్నారు. గురు వారం మండల పరిదిలోని జాలోని గుడెం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారుల నుండి అభయ హస్తం గ్యారెంటీల ధరఖాస్తు స్వీకరించి వారికి రసీధులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, అన్నెబోయిన సుధాకర్, నోముల జనార్ధన్, ఎంపీడీవో రేఖల అక్కమ్మయ్య పాల్గోన్నారు.

***గరిడేపల్లి ః*** గురువారం అభయ హస్తం ప్రజా పాలనలో భాగంగా మంగాపురం గ్రామపం చాయితీ పరిధిలో 6 గ్యారెంటీల అమల్లో భాగంగా లబ్ధిదారులకు పథకాల అమలు గురిం



చి వివరిస్తున్న గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా ఆడిట్ ఆఫీసర్ సంతోష్, తహసిల్దార్ బండ కవిత, మండల పంచాయితీ అధికారి మౌలానా, గ్రామ సర్పంచ్ శ్రీమతి పేర బోయిన మల్లీశ్వరి వెంకన్న యాదవ్, ఎంపీటీసీ సందీప్, ఉప సర్పంచ్ ధారావత్ జగ్గు నిర్మల వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు వినతి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం కోరుతూ 27 మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. కౌన్సిలర్లు సామినేని ప్రమీల, సామినేని నరేష్, కందుల కోటేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, కోట మధు, గందం యాదగిరి, గుండెల సూర్యనారాయణ, కమదన చందర్‌రావు, నాయకులు వేనేపల్లి చందర్‌రావు, పలువురు నాయకులు వినతి పత్రంలో అందజేసిన వారిలో ఉన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే







వలిగొండ, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ఆయన వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ళగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రారంభించారు అనంతరం సంగెం దాసిరెడ్డిగూడెం అక్కంపల్లి మాందాపురం వర్కట్ పల్లి గ్రామాలలో గ్రామ సభల ద్వారా ఆరు గ్యారెంటీ లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాతాళ్ల గూడెంలో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటిస్తారని ఎవరు అనుకోలేదని ఇది ధైర్యం కలిగిన ప్రభుత్వమని కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలపైనే మొదటి సంతకం చేశారని ముఖ్యమంత్రి చెప్పింది చేస్తున్నారని తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని గతంలో ఆరోగ్యశ్రీ వైద్య సహాయం క్రింద10 లక్షలకు పెంచారని రెండు గ్యారెంటీలు మొదలయ్యాయని తెలిపారు గృహలక్ష్మి కింద 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల ఇంట్లో ఉండే మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు గ్యాస్ కలెక్షన్ కలిగి ఉన్న వారికి 500 రూపాయలకే అందచేస్తామని రైతు భరోసా కింద రైతుకు ప్రతి ఏటా ఎకరానికి 15000 కౌలు రైతుకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు అందచేస్తామని గృహ జ్యోతి కింద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామని ఇందిరమ్మ ఇండ్ల కింద ఇండ్లు లేని కుటుంబాలకు సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయిలు ఆర్థికసహాయం కింద అందజేస్తామని అదేవిధంగా అమరవీరుల కుటుంబాలకు ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చేయూత పథకం ద్వారా వితంతువులకు వికలాంగులకు గీతా కార్మికులకు డయాసిస్ బాధితులకు ఒంటరి మహిళలకు వివిధ రకాల జబ్బులు కలిగిన ప్రభుత్వం ద్వారా సదరన్ సర్టిఫికెట్ పొందిన వారికి చేయూత పథకం ద్వారా పెన్షన్ లబ్ధి చేకూరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనరసింహ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మండల అభివృద్ధి అధికారి గీతారెడ్డి వ్యవసాయ అధికారి అంజనీదేవి ఎంపీవో కేదారేశ్వర్ అర్‌ఐలు కరుణాకర్ రెడ్డి మనోహర్ ఆయా గ్రామాల సర్పంచులు ఉలిపే మల్లేశం కీసర రాంరెడ్డి కొమురెల్లి సరిత సంజీవరెడ్డి సోలిపురం సాగర్ రెడ్డి గుడిసె రాజేశ్వరి నరసింహ మీసాల శేఖర్ ఎంపీటీసీలు నోముల మల్లేష్ యాదవ్ మోటే నరసింహ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి నాయకులు బద్దం సంజీవరెడ్డి మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ తుమ్మల యుగంధర్ రెడ్డి గరిసే రవి పల్సం సతీష్ గౌడ్ కాసుల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షులు పల్సం బాలరాజ్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పరిపాలన కార్యక్రమం ప్రారంభించిన అధికారులు



హాలియా, మేజర్‌న్యూస్ : ఇబ్రహీంపేట 1, అలీనగర్ సాయి ప్రతాప్‌నగర్, 2వ వార్డులలో కొత్తపల్లి, హజార్‌గూడెం గ్రామాలలో ప్రజా పరిపాలన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. కొత్తపల్లి ఎమ్మార్వో జయశ్రీ. అజార్‌గూడెం ఎంపీడీవో హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట అలీనగర్ సాయి ప్రతాప్‌నగర్‌లలో గురువారం ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రెండో వార్డ్ కౌన్సిలర్ యడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి, హాలియా మున్సిపల్ కమిషనర్ కందిమల్ల వీరారెడ్డిచే ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా స్పెషల్ అధికారి పిడి రాజ్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభం చేయుట జరిగినది. అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తుల మున్సిపల్ అధికారులు తీసుకున్నట జరుగుతుంది. కావున వార్డుల యొక్క జనాలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించవలసిందిగా జిల్లా నాయకులు ప్రజలకు తెలియపరిచారు.

# అమరుల ఆత్మ శాంతించింది

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అమరులు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అనేక విధాలుగా బతికించుకుంటూ వచ్చిన ఎంతోమంది ఉద్యమకారులు, సకలజనులు ఒక తాటిపైకి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ఏర్పడాలని ఇవాళ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను అమరులను గుర్తిస్తున్నామని చెప్పడం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కృషి ఫలితమేనని ఆయన అన్నారు. ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్, ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి చేస్తున్న పోరాట ఫలితమే నేటి ప్రభుత్వం గుర్తించడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. పోరాటాలు చేసి 2014 వరకు పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం, ఉద్యమ నాయకుడు అని చెప్పిన కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను అమరుల కుటుంబాలను ఏమాత్రం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను అమరులను ఆరు గ్యారంటీలలో గుర్తించడం ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు శీలం స్వామి, బత్తిని రవీందర్, బొడిగ సుదర్శన్, జోగు అంజయ్య, నాగేలి రాములు ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవాని సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే




రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని చిట్యాల భువనగిరి రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన భవాని సూపర్ మార్కెట్‌ను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సమాజంలో స్వశక్తితో వ్యాపార పరంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా యువతకు సహయ సహకారాలు అందజేస్తుని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకల ప్రభకర్, గంగుల వేంకట్ రాజీ రెడ్డి, జెల్లా వెంకటేశం, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహన్, మాడూరి జ్యోతి రామచంద్రరావు, కడమంచి స్వామి, నల్లా వేంకట్ రెడ్డి, సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, ఊట్కూరి నర్సింహా, గోలుసుల ప్రసాద్, కోమ్ము శేఖర్, పల్లపురవి, సూపర్ మార్కెట్ నిర్వాహకులు, తాటిపాముల నరేష్, పుసుకూరి నాగరాజు, జినుక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరహా వేణుగోపాలస్వామి దేవాలయంలో లక్ష కుంకుమార్చన తులసి పూజ





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో అతి పురాతనమైన ఆలయాలలో ఒకటైన శాల్మలికంద ఆదివరహా, వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం లక్ష కుంకుమార్చన తులసి పూజను అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మనోహరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, స్వామికి అమ్మవారికి, అష్టోత్తర శతనామా వళి, గోత్ర నామార్చన, లక్ష కుంకుమార్చన లక్ష తులసి పూజ మహిళా దాతల సహకారంతో సాలగ్రామాల దండ సమర్పించి తదనంతరం ఆరగింపు మంగళశాసనం, పాశుర ఆచ్చరణ, తదుపరి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వాహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, చైర్మన్ వెంకటేశ్వర్లు, వికాస తరంగిణి అధ్యక్షురాలు కొత్త కళావతి, ముడుంబై లక్ష్మి, ప్రియాంక, సంగీత, ఉషారాణి, రూప, అరుణమ్మ, రమాదేవి, అపర్ణ, నవత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి వేపూరి సుధీర్

నడిగూడేం, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నెల రోజుల్లో ప్రజలకు ఇచ్చన హామీలను అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు.ప్రజల కు ఇచ్చిన హామీల ను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.